# జనరల్ మేనేజర్

ఇంద్రగంటి వెంకటేశ్వర శర్మ

కృష్ణమూర్తి జనరల్ మేనేజర్‌గా ఆ ఫేక్టరీకి వచ్చి మూడు రోజులైంది. అంతకు మూడు రోజుల క్రితమే వెనకటి జనరల్ మేనేజర్ శంకర్రావు బదిలీ అయి బోంబే వెళ్లిపోయారు.

సుబ్బారావు జనరల్ మేనేజర్‌కి పెర్సనల్ సెక్రటరీ. కృష్ణమూర్తిగారు కొత్త ప్రదేశానికీ, వాతావరణానికీ ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నారు.

ఆ రోజు పొద్దున్న పదకొండు గంటలకి కృష్ణమూర్తిగారు ఆఫీసు ఫైళ్లు చూస్తూవుండగా, ఫోను మోగింది. ఫోను ముందు సెక్రటరీ తీసుకుంటాడు. తర్వాత మాట్లాడేవారిని బట్టీ, పనిని బట్టీ తనే మాట్లాడ్డమో లేక జనరల్ మేనేజర్‌కి కనెక్ట్ చెయ్యడమో చేస్తూ ఉంటాడు.

ఈ కాల్ కృష్ణమూర్తి గారికి కనెక్ట్ చెయ్యలేదు. ఆయనకి ఎందుకో అనుమానం వచ్చి సెక్రటరీ ఏం మాట్లాడుతున్నాడో వినడానికి తలుపుదాకా వెళ్లారు

"....." అవతలి నించి ఏం మాటలో తెలియలేదు.

"బోంబేకి ఈపాటికి అలవాటు అయి ఉంటారనుకొంటాను" సెక్రటరీ.

"....."

"అలాగే"

"....."

"చూసి మళ్లీ ఫోను చేసి చెబుతాను"

"....."

"అలాగే! నమస్కారం. ఉంటాను."

కృష్ణమూర్తిగారి అనుమానంలో రెండు భాగాలున్నాయి. మొదటిది– సుబ్బారావు శంకర్రావుతో తరుచు ఏదో మాట్లాడుతున్నాడని. రెండవది– తన గురించి ఏదో వివరాలు అందజేస్తున్నాడని.

ఇవాళ విన్నదాన్ని బట్టి మొదటి అనుమానం గట్టిపడింది. సందర్భాన్ని బట్టే కృష్ణమూర్తిగారి రెండవ అనుమానం కూడా గట్టిబడుతోంది. అదీకాక ఆఫీసు విషయం అయితే శంకర్రావుగారు తనతోనే మాట్లాడవచ్చుగదా! సెక్రటరీతో ఎందుకు? ఇలాంటి ఆలోచనలు కృష్ణమూర్తిగారి మెదడులో పీఠంవేసాయి.

****

ఓసారి డెప్యూటీ జనరల్ మేనేజర్ శర్మ, జనరల్ మేనేజర్ ఆఫీసులో కూర్చొనుండగా శంకర్రావుగారి మాటలు వచ్చాయి.

"శంకర్రావుగారెలా ఉన్నారు? ఆయనేమన్నా ఈ మధ్య ఫోన్ చేసారా?" అని శర్మ కృష్ణమూర్తి గారిని అడిగారు.

"శంకర్రావుగారు ఫోన్ చేస్తారు. ఆయన పాత సెక్రటరీతో ఏదో మాట్లాడుతారు. నాతో మాట్లాడాలని మర్యాద కూడా ఆయనకి లేదనుకొంటాను". మాటల సందర్భంలో కృష్ణమూర్తిగారి మనసులోని మాట పైకి వచ్చేసింది.

"ఆయన అంత అమర్యాదస్థుడు కాదనుకొంటాను" అన్నారు శర్మ.

* *

రెండేళ్ల తర్వాత కృష్ణమూర్తి గారికి బెంగుళూరు బదిలీ అయింది. ఆరోజు ఆయన ఛార్జి కొత్త జనరల్ మేనేజర్ దత్తాకి ఇచ్చి బెంగుళూరు వెళ్లారు. దత్తా కలకత్తా నుంచి వచ్చారు

* *



"నాకు మాత్రం అలా అనిపించటం లేదు. పైగా నా పనితనాన్ని గురించి సుబ్బారావుతో చర్చిస్తున్నారని కూడా నా అనుమానం" అన్నారు కృష్ణమూర్తి.

ఆ సంభాషణ నచ్చక, [illegible] ఇంక పొడిగించలేదు

****

రెండేళ్ల తర్వాత కృష్ణమూర్తిగారికి బెంగుళూరు బదిలీ అయింది. ఆ రోజు ఆయన ఛార్జీ కొత్త జనరల్ మేనేజర్ దత్తాకి ఇచ్చి బెంగుళూరు వెళ్లిపోయారు. దత్తా కలకత్తా నించి వచ్చి, ఢిల్లీ గురించి చింతపడుతున్నారు. ఇక్కడి మనుషులు ఎలా రెస్పాండు అవుతారో, వాళ్లతో ఎలా పని చేయించుకోవాలో అని ఆలోచిస్తున్నారు. కొంతకాలం అందర్నీ జాగ్రత్తగా గమనించి నిర్ణయాలు తీసుకొంటూ ఉండాలని అనుకొన్నారు.

రెండు రోజుల తర్వాత దత్తాగారి సెక్రటరీ సుబ్బారావు ఫోనులో ఏదో మాట్లాడుతున్నాడు, తెలుగులో.

"ఎవరండీ? కృష్ణమూర్తిగారా? నమస్కారం" సెక్రటరీ.

"నా పుస్తకాలు కొన్ని ఆఫీసు కప్‌బోర్డులో మరిచిపోయాను. పుస్తకాలపైన నా పేరు ఉంటుంది కొంచెం వేరుచేసి ఎవరైనా బెంగుళూరు వస్తుంటే పంపించండి." అవతలినించి కృష్ణమూర్తిగారు సుబ్బారావుకి చెప్పారు.

"అలాగేనండీ" సుబ్బారావు.

"....."

"నమస్తే కృష్ణమూర్తిగారూ. ఉంటాను."

చాటుగా వింటున్న దత్తాకి ఏమాత్రం అర్థం కాలేదు. ఒకటే మాత్రం అర్థం అయింది, సుబ్బారావు ఏదో కృష్ణమూర్తితో మాట్లాడుతున్నాడు. ఎలాగైనా ఇద్దరూ తెలుగువాళ్లు కదా! ఏదో నాగురించే చెబుతూ ఉండి ఉంటాడు. ఆఫీసు పనైతే కృష్ణమూర్తి నాతోనే మాట్లాడేవారు కదా! నాగురించి కృష్ణమూర్తి కూడా ఏదో వివరాలు రాబడుతున్నట్లున్నారు. ఇలా అనుకొంటూ తలుపు వెనకనించి సీటు దగ్గరికి నడిచారు కొత్త జనరల్ మేనేజర్ దత్తా.